పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 13 : పంచాయతీ విధులను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా రూపకల్పనపై వచ్చిన అభ్యంతరాలను రిజిష్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు బదిలీ, రిలీవింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకుని ప్రతి గ్రామంలో నూతన కార్యదర్శి విధుల్లో చేరిపోవాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, డీపీవో ఆశాలత, డీఎస్‌వో చందన్‌కుమార్, డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీవోలు పాల్గొన్నారు.

ఖమ్మంజిల్లా సంక్షేమ అధికారిగా లెనీనా

మధిర సీడీపీవో ధనమ్మకు ఉద్యోగోన్నతి

డీడబ్ల్యూవో స్వర్ణలత లెనీనా

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 13 : ఖమ్మంజిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగులశాఖ అధికారి(డీడబ్ల్యూవో)గా స్వర్ణలత లెనీనా నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర స్త్రీ, శిశు, సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రవ్యాప్తంగా పది మంది సీడీపీవోలకు డీడబ్ల్యూవోగా ఉద్యోగోన్నతి కల్పించారు. అందులో భాగంగా ప్రస్తుతం ములుగు జిల్లా ఇన్‌చార్జి డీడబ్ల్యూవోగా విధులు నిర్వహిస్తున్న స్వర్ణలత లెనీనాకు ఖమ్మం జిల్లా డీడబ్ల్యూవోగా ఉద్యోగోన్నతి కల్పించారు. అదేవిధంగా ప్రస్తుతం మధిర ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోగా విధులు నిర్వహిస్తున్న ఎం.ధనమ్మకు సైతం ఆసిఫాబాద్ కుమ్రంబీం జిల్లా డీడబ్ల్యూవోగా ఉద్యోగోన్నతి కల్పించారు. ప్రస్తుతం ఖమ్మం డీడబ్ల్యూవోగా విధులు నిర్వహిస్తున్న కే.రాంగోపాల్‌రెడ్డికి పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది.

సీఎంఆర్ఎఫ్‌కు రేషన్‌డీలర్ల వితరణ

చెక్కును కలెక్టర్‌కు అందజేస్తున్న రేషన్‌డీలర్లు

రఘునాథపాలెం, సెప్టెంబర్ 13 : ఖమ్మంలోని మున్నేరు వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లా రేషన్‌డీలర్లు ముందుకొచ్చారు. ఖమ్మంజిల్లా రేషన్‌డీలర్స్ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.1.50 లక్షలు వితరణగా అందజేశారు. ఈ మేరకు చెక్కును శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్‌దత్, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ జానీమియా, ఉపాధ్యక్షుడు రాయల బిందుమాధవి, గౌరవాధ్యక్షుడు వెంకటరెడ్డి, ఖమ్మంఅర్బన్ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, మహేశ్, విష్ణువర్ధన్, కవిత, సంతోశ్, బాబు పాల్గొన్నారు.

నేటినుంచి ఖమ్మం ఏఎంసీకి సెలవులు

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 13 : ఖమ్మం నగర వ్యవసాయ మార్కెట్‌కు నేటి నుంచి నాలుగురోజులపాటు సెలవులు ఉంటాయని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాలు వారాంతపు సెలవులు కాగా సోమ, మంగళవారం వర్తకసంఘం వ్యాపారుల విజ్ఞప్తి మేరకు సెలవులు ప్రకటించామని, బుధవారం యధావిధిగా క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు.

పోటీ పరీక్షలపై శిక్షణ కల్పించాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 13 : విద్యార్థులకు ఇంటర్ తరగతులతోపాటు ఎప్‌సెట్, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలపై ప్రతిరోజు శిక్షణ కల్పించాలని డీఐఈవో రవిబాబు ప్రిన్సిపాళ్లకు సూచించారు. శుక్రవారం నగరంలోని శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హాజరుశాతం పెంచాలని, స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు.

ఐఎంఏ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 13 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం కమిటీ ఎన్నిక శుక్రవారం నగరంలోని ఐఎంఏ హాల్‌లో జరిగింది. గత కమిటీనే మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ కంభంపాటి నారాయణరావు, జనరల్ సెక్రటరీగా డాక్టర్ జగదీష్, కోశాధికారిగా డాక్టర్ గుబ్బల స్వప్నను ఎన్నుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 13 : జాతీయ విదేశీ విద్యానిధి పథకానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ అభివృద్ధిశాఖ డీడీ కస్తాల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే ఎస్సీ విద్యార్థులకు అవకాశం ఉందని తెలిపారు. ప్రకటన జారీ చేసిన 45 రోజుల్లోపు www.nosmsje.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

రఘునాథపాలెం, సెప్టెంబర్ 13 : మున్నేరు వరద ముంపునకు గురైన బాధితులకు ఖమ్మం నగరం పాండురంగాపురానికి చెందిన అంబేద్కర్ సెంటర్ యూత్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి బియ్యం, వంట సరుకుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో యూత్ బాధ్యులు వేంపల్లి విష్ణు, తప్పెట్ల భాస్కర్, షేక్ మదార్, వేంపల్లి ఉదయ్, అజయ్, కోటగిరి రామకృష్ణ, బొడ్డు ఉదయ్, అన్నారపు రవి పాల్గొన్నారు.

సత్తుపల్లి, సెప్టెంబర్13: కల్లూరుకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ధారా సురేష్ తన తండ్రి ధారా నాగేశ్వర రావు వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మంలోని మున్నేరు వరద బాధితులను పరామర్శించి దుప్పట్లు, నిత్యవసర వస్తువులు అందజేశారు.

సత్తుపల్లి: దుప్పట్లు, సరుకులు పంపిణీ చేస్తున్న సురేష్

సత్తుపల్లి టౌన్: బియ్యం అందజేస్తున్న రవి

దుప్పట్ల పంపిణీ..

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 13 : రాకాశితండా వరద బాధితులకు బీఆర్ఎస్ మండల నాయకుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చామకూరి రాజు, ఆర్మీ రవి, పరికపల్లి చంద్రశేఖర్, మల్లయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే తిరుమలాయపాలెం ఎస్ఐ జగదీశ్ 82 కుటుంబాలకు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేశారు.

రఘునాథపాలెం : సరుకులు అందజేస్తున్న యూత్ సభ్యులు

తిరుమలాయపాలెం: దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఉపేందర్‌రెడ్డి

992 మంది ఖాతాల్లో వరద సాయం జమ

మధిర, సెప్టెంబర్ 13 : ఇటీవల వరదలతో నష్టపోయిన 992 మంది బాధితుల ఖాతాల్లో ప్రభుత్వం సాయం జమ చేసిందని తహసీల్దార్ రాచబండి రాంబాబు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వేలో మొత్తం 992 మంది బాధితులను గుర్తించగా.. ఒక్కొక్కరికి రూ.16, 500 చొప్పున.. రూ.1,63,68,000 వారి ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షఫీవుల్లా, సీఐ మధు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్13: ఖమ్మం వరద బాధితులకు తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి చెందిన గణేషుల రవి ఆధ్వర్యంలో 10 క్వింటాళ్ల బియ్యాన్ని శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయికి అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈగా జయలక్ష్మి

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 13: సత్తుపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈగా జే జయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జయలక్ష్మిని కోరారు. జయలక్ష్మికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

పాలేరు పాత కాలువను పరిశీలన

కూసుమంచి, సెప్టెంబర్ 13: కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ పరిధిలోని పాత కాలువను ఇరిగేషన్ ఈఈ మంగలపుడి వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న కాలువ గట్లకు మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు. మినీ హైడల్ విద్యుత్ ఉత్పాదన కేంద్రం వద్ద సాగర్ కాలువకు గండి పడడంతో దాని ప్రవాహంతో పాత కాలువకు గండి పడిందని అన్నారు. ఈ ప్రాంతాన్ని కూడా ఈఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు.

'శ్రీచైతన్య'లో ఓరియెంటేషన్ వేడుకలు

మాట్లాడుతున్న కళాశాల ఏవో పన్నాల కృష్ణమూర్తి

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 13: మండలంలోని పొన్నెకల్లులో ఉన్న శ్రీచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రీసెర్చ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు శుక్రవారం ఓరియెంటేషన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ వంటి మహా నగరాల్లోని ఇంజినీరింగ్ కళాశాలకు దీటైన విద్యను అందిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా ఉన్నతోద్యోగాలను కల్పించే దిశగా విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. రిటైర్డు ప్రొఫెసర్ దినకర్, కళాశాల బాధ్యులు సాయి గీతిక, మురళీకృష్ణ, పన్నాల కృష్ణమూర్తి, బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 13 : నగరంలోని ముస్తాఫనగర్ సెక్టార్ పరిధిలోని శాంతినగర్-1 అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర స్త్రీ, శిశు, సంక్షేమశాఖ కార్యాలయం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏడీ స్థాయి అధికారులైన జ్యోతి, విజయలక్ష్మి కేంద్రంలోని రిజిష్టర్లు, పిల్లల బరువులకు సంబంధించిన గణాంకాలను పరిశీలించారు, అర్బన్ ఐసీడీఎస్ సీడీపీవో వీరభద్రమ్మ, సెక్టార్ పర్యవేక్షకురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు మృతి

కూసుమంచి, సెప్టెంబర్ 13 : కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు వాచేపల్లి పెదరాంరెడ్డి (99) శుక్రవారం మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం మృతిచెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నప్పటికీ కుమార్తె ఇప్పటికే మరణించింది. కాగా, పెదరాంరెడ్డికి మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు. గట్టుసింగారంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చెరువును పరిశీలించిన అధికారులు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 13 : పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్న మామునూరుపేట చెరువును పర్యాటక శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ.9 కోట్లు మంజూరు చేయించగా.. చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ఎండీ యు.ఉపేందర్‌రెడ్డి, ఎస్ఈ సరిత, డీఈ రామకృష్ణ, పీడీ సుమన్, జేఈ స్మిత, తహసీల్దార్ ఉషా శారద, ఆర్ఐ రాజశేఖర్, ఇరిగేషన్ శాఖ ఈఈ సీ.హెచ్.రామకృష్ణ, డీఈ సాంబశివరావు, జేఈ అనూజ పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

ఖమ్మం మెయిన్‌బ్రాంచ్ (0775)
1-7-70, మధు కాంప్లెక్స్, ఖమ్మం, తెలంగాణ
cb775@canarabank.com

ఇ-వేలం అమ్మకం

ఇ-వేలం తేది & సమయం: 30-09-2024న ఉ. 11.30 గం. నుండి మ. 12.30 గం. వరకు (అమ్మకం ముగిసేంత వరకూ ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధిగల అపరిమిత పొడిగింపులతో) బయానా దాఖలుకు చివరి తేది: 27-09-2024న సా.5.00 గం. వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ /భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా **కెనరా బ్యాంక్**కు బకాయిలు + దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే పాతిపబికన"** విక్రయింపబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

1 **రుణగ్రహీత పేరు: శ్రీనివాస్ బెజగాం (రుణగ్రహీత)** W/o. **సోమయ్య, ఇం.నెం.3-23/2, తొర్రూర్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపాన, మహబూబాబాద్ జిల్లా, హామీదారు/తనఖాదారులు: శ్రీదేవి బెజగాం (హామీదారు), ఇం.నెం.3-23/2, తొర్రూర్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపాన, మహబూబాబాద్ జిల్లా.**
మొత్తం బకాయి: రూ. 20.37,100.73 (ఇరవై లక్షల ముప్పై ఏడు వేల ఒక వంద రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం కార్పొరేషన్ పరిధి, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం సర్వే నెం.156/ఎ జిఆర్‌ఆర్ శ్రీనివాసం యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 40 అ.వెడల్పు రోడ్, దక్షిణం: మనోహరం వెంచర్ భూమి, తూర్పు: సర్వే నెం.156/ఎ భూమి, పడమర: సర్వే నెం.157లో భూమి.
రిజర్వు ధర: రూ. 8,97,750/- బయానా: రూ. 89,775/- జిడ్ పెంపుదల: రూ.20,000/-

2 **రుణగ్రహీత పేరు: M. శివ శంకర్ రెడ్డి తండ్రి రామ సుబ్బారెడ్డి, ఇం.నెం.10-68, వర్తక సంగం రోడ్, సాయి హాస్టిటల్, గార్ల, మహబూబాబాద్ జిల్లా, హామీదారు/తనఖాదారు: M. కార్తిక్ రెడ్డి తండ్రి శివ శంకర్ రెడ్డి, ఇం.నెం.10-68, వర్తక సంగం రోడ్, సాయి హాస్టిటల్, గార్ల, మహబూబాబాద్ జిల్లా.**
మొత్తం బకాయి: రూ. 34,02,800.37 (ముప్పై నాలుగు లక్షల రెండు వేల ఎనిమిది వందల రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం కార్పొరేషన్ పరిధి, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం, సర్వే నెం.156/ఎ, జిఆర్‌ఆర్ శ్రీనివాసంలో గోదావరి బ్లాక్‌లో మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా 1102.00 చ.అ., ఫ్లాట్ నెం.101 యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: కారిడార్, తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ.
రిజర్వు ధర: రూ. 14,70,600/- బయానా: రూ. 1,47,100/- జిడ్ పెంపుదల: రూ.20,000/-

3 **రుణగ్రహీత పేరు: ఆరుద్ర నాగేశ్వర్ రావు తండ్రి నరసింహా రావు, ఇం.నెం.4-101, బెల్లంపల్లి, రామాలయం సమీపాన, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507002.**
మొత్తం బకాయి: రూ. 25,43,775.02 (ఇరవై ఐదు లక్షల నలభై మూడు వేల ఏడు వందల డెబ్బై ఐదు రూపాయల రెండు పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం, సర్వే నెం.156/ఎలో 39-00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, జిఆర్‌ఆర్- శ్రీనివాసంలో గోదావరి బ్లాక్‌లో కామన్ ఏరియా కలిపి 798 చ.అ. ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తులో, ఫ్లాట్ నెం.503 కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఫ్రీమ్డ్ స్ట్రక్చర్ యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఫ్లాట్ నెం.502, పడమర: ఖాళీ.
రిజర్వు ధర: రూ. 10,17,000/- బయానా: రూ. 1,01,700/- జిడ్ పెంపుదల: రూ.20,000/-

4 **రుణగ్రహీత పేరు: నరేంద్రుల రేణుక భర్త ఉపేందర్ రావు, ఇం.నెం.5-11-23, కూలీ లేన్, కొత్తగూడెం, తెలంగాణ-507101, నరేంద్రుల ఉపేందర్ రావు తండ్రి వీరభద్రం, ఇం.నెం.5-11, కూలీ లేన్, కొత్తగూడెం- 507101, హామీదారు/ తనఖాదారులు: పదకంటి సునంద భర్త కిరణ్ కుమార్, ఇం.నెం.2-2-1130/11/ఎ, ఇందిరా నగర్, న్యూ నల్లకుంట, ముసీరాబాద్, హైదరాబాద్-500044.**
మొత్తం బకాయి: రూ. 20,00,243.06 (ఇరవై లక్షల రెండు వందల నలభై మూడు రూపాయల ఆరు పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా. డిమాండ్ నోటీస్ జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తం తగువిధంగా లెక్కించబడినవి.
స్థిరాస్తుల వివరణ: ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శ్రీనివాసం వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం, సర్వే నెం.156/ఎలో జిఆర్‌ఆర్- శ్రీనివాసంలో వశిష్ట బ్లాక్‌లో 2వ అంతస్తులో, ఫ్లాట్ నెం.304 యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్ మరియు ఖాళీ, పడమర: ఫ్లాట్ నెం.305.
రిజర్వు ధర: రూ. 9,43,740/- బయానా: రూ. 94,374/- జిడ్ పెంపుదల: రూ.20,000/-

5 **రుణగ్రహీత పేరు: రెబెల్లి గీత భర్త శివ కుమార్, ఇం.నెం. 12-120-5, సిసి రోడ్, శ్రీనగర్ కాలనీ, తొర్రూర్, తెలంగాణ-506163, హామీదారు/ తనఖాదారులు: తూర్పాటి పెద్దమల్లయ్య తండ్రి వీరయ్య, ఇం.నెం. 12-120-5, సాయినగర్ రోడ్, తొర్రూర్, తెలంగాణ-506163,**
మొత్తం బకాయి: రూ. 25,54,859.33 (ఇరవై ఐదు లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: ఖమ్మం, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం, సర్వే నెం.156/ఎలో బి వశిష్ట బ్లాక్‌లో 1వ అంతస్తులో, సగం పూర్తయిన నివాస ఫ్లాట్ నెం.207 యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఫ్లాట్ నెం.206, పడమర: ఖాళీ.
రిజర్వు ధర: రూ. 9,43,740/- బయానా: రూ. 94,374/- జిడ్ పెంపుదల: రూ.20,000/-

6 **రుణగ్రహీత పేరు: తూర్పాటి పెద్దమల్లయ్య తండ్రి వీరయ్య, ఇం.నెం. 12-120-5, సాయినగర్ రోడ్, తొర్రూర్, తెలంగాణ-506163, తూర్పాటి అంజనమ్మ భర్త పెద్దమల్లయ్య, ఇం.నెం. 12-120-5, సాయినగర్ రోడ్, తొర్రూర్, తెలంగాణ-506163,**
మొత్తం బకాయి: రూ. 30,61,109.53 (ముప్పై లక్షల అరవై ఒక్క వేల ఒక వంద తొమ్మిది రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: ఖమ్మం, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం, సర్వే నెం.156/ఎలో 39-00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, జిఆర్‌ఆర్- శ్రీనివాసంలో వశిష్ట బ్లాక్‌లో కామన్ ఏరియా కలిపి 1102 చ.అ. ప్లింత్ ఏరియాతో 3వ అంతస్తులో, ఫ్లాట్ నెం.401 కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఫ్రీమ్డ్ స్ట్రక్చర్ యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: కారిడార్, తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ.
రిజర్వు ధర: రూ. 11,50,200/- బయానా: రూ. 1,15,020/- జిడ్ పెంపుదల: రూ.20,000/-

7 **రుణగ్రహీత పేరు: తూర్పాటి ప్రకాశ్ ముత్యంరాజ్** S/o. **కమలమ్మ ఇం.నెం. 10-40-2, తొర్రూర్, తెలంగాణ-506163, సహ-రుణగ్రహీత: తూర్పాటి కవిత భర్త ప్రకాశ్ ముత్యంరాజ్ , ఇం.నెం. 10-40-2, తొర్రూర్, తెలంగాణ-506163.**
మొత్తం బకాయి: రూ. 27,37,616.11 (ఇరవై ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల పదహారు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: ఖమ్మం, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం, సర్వే నెం.156/ఎలో 39-00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, జిఆర్‌ఆర్- శ్రీనివాసంలో వశిష్ట బ్లాక్‌లో కామన్ ఏరియా కలిపి 1102 చ.అ. ప్లింత్ ఏరియాతో 3వ అంతస్తులో, ఫ్లాట్ నెం.402 కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఫ్రీమ్డ్ స్ట్రక్చర్ యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్ మరియు ఖాళీ, పడమర: ఫ్లాట్ నెం.403.
రిజర్వు ధర: రూ. 9,43,740/- బయానా: రూ. 94,374/- జిడ్ పెంపుదల: రూ.20,000/-

ఆస్తిని 27-09-2024న మ. 4.00 గం.లోగా తనిఖీ చేసుకొనవచ్చు.

*బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు.
రిజర్వు ధరలో 10% బయానాను M/s PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఇ-వాలెట్‌లో డిపాజిట్ చేయాలి (ఇ-బిక్రీ పోర్టల్‌లో నేరుగా లేదా అందులో చలాన్‌ను జనరేట్ చేయుట ద్వారా సదరు చలాన్‌లో తెలిపిన విధంగా అకౌంట్ వివరాలలో RTGS/NEFT ద్వారా బయానాను డిపాజిట్ చేయాలి.
వేలం ఆన్‌లైన్ పోర్టల్ **https://ebkray.in** ద్వారా నిర్వహించబడును.
బిడ్డింగ్ ప్రాసెస్ మ్యానువల్, బిడ్డర్ రిజిస్ట్రేషన్ మరియు బయానా చెల్లింపు కొరకు దర్శించండి: ఆన్‌లైన్ పోర్టల్ **https://ebkray.in.**
సంప్రదించండి: 8291220220, ఇమెయిల్: **support.ebkray@psballiance.com.**
అమ్మకం సవిరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళలలో **బిఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, ఖమ్మం శాఖ, ఫోన్: 7738980515** వారిని సంప్రదించవచ్చును.
తేది: 12-09-2024, ప్రదేశం: వరంగల్ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వాసిరెడ్డి

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 13 : ఖమ్మంజిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వాసిరెడ్